భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి



దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కోసం శ్రీకృష్ణ భగవానుడు భువిపై అవతరించిన పర్వదినం శ్రీకృష్ణాష్టమి. అందరి జీవితాల్లో అడ్డంకులు తొలగించి సుఖ, సంతోషాలు నింపాలని కోరుకుంటూ గురువారం ప్రజలు ఆలయాలకు వెళ్లి రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద యువతీ, యువకులు ఉట్టి కార్యక్రమంలో పాల్గొని గోవుల కృష్ణుడు.. గోపికల కృష్ణుడు అంద రివాడు.. అంటూ మురళీ చేతబట్టి ఆటపాటలతో సందడి చేశారు. పలువురు తల్లిదండ్రులు తమ చిన్నారులను కృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలతో అలంకరించి మురిసిపోయారు. – సాక్షి నెట్‌వర్క్



ఇల్లెందు: ఇందిరానగర్ క్రీడా మైదానంలో వేడుకలు తిలకిస్తున్న మహిళలు



ఇల్లెందు: వేడుకలు ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు



జూలూరుపాడు: కాకర్లలో శ్రీ వేణుగోపాల స్వామిని దర్శించుకున్న భక్తులు



టేకులపల్లి: బోడు గ్రామంలో...



ఇల్లెందు: ఉట్టి కొడుతున్న యువకులు



కొత్తగూడెంటౌన్: గౌతంపూర్‌లో...



ఇల్లెందురూరల్: సుభాష్‌నగర్‌లో శ్రీకృష్ణునికి పూజలు చేస్తున్న మహిళలు



పాల్వంచ: రాధాకృష్ణ ఆలయంలో...



కొత్తగూడెంటౌన్: శ్రీకృష్ణుడి వేశధారణలోని చిన్నారితో తల్లి







ఇల్లెందురూరల్: రాధాకృష్ణుల వేషధారణలో అలరిస్తున్న బాలబాలికలు

క్లుప్తంగా

ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి



మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ: మున్సిపాలిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు కోరారు. గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ ఎ.స్వామిని కలిసి వినతిపత్రం అందించారు. మాట్లాడుతూ... 25 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతో కార్మికులు మున్సిపాలిటీల్లో పనిచేస్తున్నారని, నిత్యావసరాల ధరలు పెరుగుతున్న తరుణంలో వారి కుటుంబపోషణకు భారంగా మారిందన్నారు. వీరి సమస్యను గుర్తించి ఉద్యోగ భద్రత గుర్తించి రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జేఏసీ నాయకులు బొందిలి రాంబాబు, సిరాజుద్దీన్, జానీ, కిరణ్, చావా రవి, ప్రసాద్, రమేశ్, యాసీన్, నాగరాజు పాల్గొన్నారు.

కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించండి



దీక్షకు మద్దతు తెలుపుతున్న యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు

సూపర్‌బజార్(కొత్తగూడెం): జిల్లాలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సేవలు అమూల్యమైనవని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు అన్నారు. కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ధర్నా చౌక్ వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సదర్శించి సంఘీభావం తెలిపారు. మాట్లాడుతూ.. ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, అప్పటి వరకు టైంస్కేల్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. కె.రాంబాబు, అర్వపల్లి సత్యనారాయణ, మంగీలాల్ నాయక్, రాములు నాయక్, ఎం.బిచ్చా, మోహన్ రాథోడ్, మోహన్‌బుట్టు, చందర్‌లాల్ పాల్గొన్నారు.

కేఓసీలో మైనింగ్ స్టాఫ్ నిరసన



కేఓసీలో మేనేజర్‌కు వినతిపత్రం అందజేస్తున్న మైనింగ్ ఉద్యోగులు

టేకులపల్లి: ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న సమస్యలను పరిష్కరించాలని మైనింగ్ స్టాఫ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కోయగూడెం ఓపెన్ కాస్టు పీఓ కార్యాలయం వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. గని మేనేజర్ సౌరభ్ సుమన్‌కు వినతిపత్రం అందజేశారు. సింగరేణిలో కాంట్రాక్ట్ ప్రాతిపదికన ఎంవీటీసీలలో ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన అధికారులు, ఈఅండ్‌ఎం అధికారులు, సూపర్ వైజర్ల నియామకానికి జారీ చేసిన సర్క్యులర్‌ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మైనింగ్ స్టాఫ్ కరుణాశంకర్, సమ్మయ్య, మనోజ్ కుమార్, ఇంతియాజ్, వి.శంకర్, బాలుకుమార్, రాహుల్ పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పార్టీని ఆదరించండి



మాట్లాడుతున ప్రసాదరావు

టేకులపల్లి: దేశంలోనే ఎక్కడా లేని విధంగా, గత పాలకులు ఎవరూ అమలు చేయని సంక్షేమ, అభివృద్ధి పథకాలు కేసీఆర్ అమలు చేస్తున్నారని, ఆయన పాలనలో అన్నివర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉన్నారని బీఆర్‌ఎస్ అనుబంధ దళిత కమిటీ నాయకుడు కాలె ప్రసాదరావు, మందరాజు అన్నారు. ఈ మేరకు గురువారం కమిటీ ఆధ్వర్యంలో మండలంలో ప్రచారంలో భాగంగా శంభునిగూడెం గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. మూడోసారి కూడా కేసీఆర్‌నే సీఎంగా చేయాలని, ఇల్లెందులో హరిప్రియను భారీ మెజారిటీతో గెలిపించాలని, దళితులతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి కిరణ్, ముచ్చ జయరాజు, కనకం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపండి..



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే హరిప్రియ

ఇల్లెందు: బీఆర్‌ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నా.. ఆశీర్వదించాలని ఎమ్మెల్యే బానోతు హరిప్రియ పట్టణ ప్రజలను కోరారు. గురువారం పట్టణంలోని 16, 17, 18, 24 వార్డుల లో ప్రజలతో మాటామంతీ నిర్వహించారు. సీఎం కేసీఆర్ బాటలో గులాబీ జెండా నీడలో పయనిస్తున్న తనకు బీఆర్‌ఎస్ పార్టీ నుంచి పోటీ చేసే అవకాశం దక్కిందన్నారు. ఎన్నో ఏళ్లుగా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న ఇల్లెందు అభివృద్ధిలో భాగస్వామిని అవుతానని పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి మళ్లీ అసెంబ్లీకి పంపించాలని విన్నవించారు. ఆమె వెంట గ్రంథాలయ కమిటీ చైర్మన్ దిండిగల రాజేందర్, మున్సిపల్ వైస్ చైర్మన్ సయ్యద్ జానీపాషా, శ్రీనివాసరెడ్డి, జేకే శ్రీనివాస్, పరుచూరి వెంకటేశ్వరరావు, సుధీర్‌తోత్లా, రంగనాథ్, గిన్నారపు రజిత, పాబోలు స్వాతి, సయ్యద్ ఆజం, నెమలి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ తరగతులు ప్రారంభం

సింగరేణి(కొత్తగూడెం): కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఉచిత వృత్తి శిక్షణ తరగతులు.. టైలరింగ్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులను ఏరియా సేవా అధ్యక్షురాలు ఎం.మధురవాణి షాలెంరాజు గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, లేడీస్ క్లబ్ సెక్రటరీ అనిత, ఫాతిమా రజాక్, సీనియర్ పీఓ సంఘమిత్ర, సేవా కోఆర్డినేటర్ సాగర్, కమ్యూనికేషన్ కోఆర్డినేటర్ రామాల ప్రసాద్, సేవా సెక్రటరీ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

ఘనంగా పోషక మాసోత్సవం

టేకులపల్లి: ఐసీడీఎస్ టేకులపల్లి ప్రాజెక్టు పరిధిలోని టేకులపల్లి, బోడు, సులానగర్, బొమ్మనపల్లి, గంగారం సెక్టార్ల పరిధిలో గురువారం సూపర్‌వైజర్ల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ కేఎం.తార మాసోత్సవాలను పర్యవేక్షించారు. పలు గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాసన చేశారు. చిన్నారులకు చేతులు శుభ్రం చేసుకోవడం నేర్పించారు. తల్లీబిడ్డల సంరక్షణ కోసం పోషకాహారం తింటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ నెల 30 వరకు జరిగే పోషకాహార వారోత్సవాలను బాలింతలు, గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో లభించే గుడ్లు, పాలు, బాలామృతం ఉపయోగాలు వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహారం తీసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అనురాధ, యశోధ, లక్ష్మి, నిర్మల, సక్కుబాయి, సులానగర్‌లో జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ బుజ్జి, కార్యదర్శి పవిత్ర, అంగన్‌వాడీ టీచర్లు పి.పద్మ, రాజేశ్వరి, వై.పద్మావతి, మంగతాయారు, ఆశా వర్కర్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసరాల ధరలు తగ్గించండి



మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

జూలూరుపాడు: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం జూలూరుపాడులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్ మాట్లాడుతూ.. దేశంలో రోజురోజుకీ నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని, పెరిగిన ధరలను తక్షణమే తగ్గించాలని డిమాండ్ చేశారు. 2014 ఎన్నికల సమయంలో బీజేపీ అధికారంలోకి వస్తే ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న హామీ ప్రధాని నరేంద్ర మోదీ అమలు చేయలేదని ఆరోపించారు. కార్యక్రమంలో వల్లమల్ల చందర్‌రావు, బానోత్ ఇస్రా, లకావత్ శ్రీను, బొల్లు లక్ష్మయ్య, గార్లపాటి పవన్‌కుమార్, బోడా అభిమిత్ర, పెరుమాళ్ల పవన్, జెమ్మి యశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

11న నుంచి అంగన్‌వాడీల సమ్మె

సూపర్‌బజార్(కొత్తగూడెం): రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సర్వీస్ క్రమబద్ధీకరించాలని, ఉపాధ్యాయులకు ఇస్తున్న విధంగానే కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్‌తో పాటు మొత్తం 19 రకాల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 11 నుంచి ఏఐటీయూసీ, సీఐటీయూలు జేఏసీగా ఏర్పడి సమ్మె చేపట్టనున్నట్లు అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నరాటి ప్రసాద్ అన్నారు. కలెక్టరేట్ వద్ద గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సుమారు 60 వేలమంది అంగన్‌వాడీలు ఉండగా జిల్లాలో 3,065 మంది టీచర్లు, ఆయాలు పనిచేస్తున్నారని తెలిపారు. ఐసీడీఎస్ కమిషనర్ భారతి హోలికేరి అంగన్‌వాడీలు సమ్మెలోకి వెళ్లకుండా పీడీలు, సీడీపీఓలపై ఒత్తిడి తెస్తున్నారని ఆరోపించారు. సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విచ్ఛిన్నం చేయాలనుకోవడం శోచనీయమన్నారు. భద్రతలేని ఉద్యోగాలు, చాలీచాలని వేతనాలతో ఎన్ని సంవత్సరాలు పనిచేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గోనె మణి, రెడ్డి అరుణ, పాయం లత, రూప, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రసాద్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ర్యాలీ

రాహుల్‌గాంధీ 12 రాష్ట్రాల్లో భారత్ జోడో యాత్ర నిర్వహించి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. మాట్లాడుతూ... కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రాహుల్‌గాంధీ ప్రజాసమస్యలను పరిష్కరిస్తారన్నారు. ఈ యాత్ర పార్టీ నాయకులు, కార్యకర్తల్లో నూతన జోష్ నింపిందన్నారు. – సాక్షి నెట్‌వర్క్



కొత్తగూడెంరూరల్: ర్యాలీలో ఎడవల్లి కృష్ణ



ఇల్లెందులో ర్యాలీ నిర్వహిస్తున్న కోరం కనకయ్య, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు



జూలూరుపాడులో సంబరాలు జరుపుకుంటున్న కాంగ్రెస్ శ్రేణులు

దరఖాస్తుల ఆహ్వానం

పాల్వంచ: పాల్వంచలోని మైనార్టీ గురుకుల కళాశాలలో జువాలజీ, కెమిస్ట్రీ లెక్చరర్, స్టాఫ్ నర్స్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ షేక్.బిపాసా గురువారం ఒక ప్రకటనలో కోరారు. లెక్చరర్ పోస్టులకు ఎంఎస్సీ, బీఈడీ, స్టాఫ్ నర్సు పోస్టులకు జీఎన్‌ఎం, బీఎస్సీ నర్సింగ్ విద్యార్హతతో పాటు నాలుగు సంవత్సరాల అనుభవం ఉండాలని, బయోడేటా, విద్యార్హత, అనుభవం, ఆధార్ కార్డుల జిరాక్స్‌లు, రెండు పాస్ ఫొటోలు కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా మైనార్టీ సంక్షేమ కార్యాలయంలో లేదా కళాశాలలో ఈనెల 11వ తేదీలోగా అందించాలని కోరారు.

11న మెగా జాబ్ మేళా


సుజాతనగర్: డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ తెలంగాణ వారి ఆధ్వర్యంలో ఈ నెల 11న అబ్దుల్ కలాం ఇంజనీరింగ్ కళాశాలలో జరగనున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ చావా లక్ష్మీనారాయణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామీణ ప్రాంతాలల్లో ఎస్సెస్సీ, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ, ఎంబీఏ, బీటెక్ పూర్తి చేసిన వారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా మంగీలాల్



జూలూరుపాడు: కాంగ్రెస్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడిగా గాంధీనగర్ గ్రామ పంచాయతీ గంగారం తండాకు చెందిన మాలోత్ మంగీలాల్ నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు గురువారం మంగీలాల్ నాయక్ స్థానిక విలేకరులకు తెలియజేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు, భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యలకు మంగీలాల్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

హెడ్‌కానిస్టేబుల్ మృతి



సైదేశ్వరరావు (ఫైల్)

ఇల్లెందురూరల్: మండలంలోని కొమరారం పోలీసుస్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న సైదేశ్వరరావు (52) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. ఖమ్మం పట్టణంలోని ప్రకాష్‌నగర్‌కు చెందిన సైదేశ్వరరావు కొంతకాలంగా క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు. ఎస్సై గిరిధర్‌రెడ్డి, సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

జీపీ భవన నిర్మాణానికి స్థల పరిశీలన

ఇల్లెందురూరల్: బాలాజీనగర్ నిర్మించనున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ స్థలాన్ని పంచాయతీరాజ్ శాఖ డీఈ రామకృష్ణ, ఏఈ రాజు, ఎంపీఓ చిరంజీవి గురువారం పరిశీలించారు. గతంలో రెవెన్యూ అధికారులు కేటాయించిన స్థలం వివాదాస్పదంగా ఉంది. దీంతో అధికారులు ప్రస్తుత కార్యాలయ ప్రాంగణంలో పంచాయతీ భవనం నిర్మించాలని నిర్ణయించారు. ఉన్నతాధికారుల అనుమతితో పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని డీఈ రామకృష్ణ తెలిపారు.

తుదిశ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటా..

కొత్తగూడెంఅర్బన్: కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకపోతోందని ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం కొత్తగూడెం పట్టణంలో 19, 20, 21, 22, 32 వార్డులలో ఎమ్మెల్యే పర్యటనలు చేసి సుమారు రూ.14 కోట్ల అభివృద్ధి పనులకు భూమి పూజలు చేశారు. మాట్లాడుతూ.. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ హ్యాట్రిక్ సాధించడం ఖాయమన్నారు. అభివృద్ధిని సహించలేని ప్రతిపక్షాలు గ్లోబెల్ ప్రచారాలు చేస్తున్నాయని విమర్శించారు. పోడు పట్టాలను పంపిణీ చేసి గిరిజనుల ఆరాధ్యదైవమయ్యారని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ఏ వీధిలో చూసినా వనమా శిలాఫలకాలే కనిపిస్తున్నాయన్నారు. అభివృద్ధిలో తనకు ఎవరూ సాటిరారని, అంచెలంచెలుగా రాజకీయాలలో ఎదిగిన వాడిని, ఎవరికీ ఏం కావాలో తనకు తెలుసునన్నారు. 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో, అధికారం వున్నా లేకున్న ప్రజల మధ్యనే ఉంటానని పేర్కొన్నారు. తుదిశ్వాస వరకు ప్రజాసేవలోనే ఉంటానని, కొత్తగూడెం నియోజకవర్గం నా జన్మభూమి.. పుణ్యభూమి.. కర్మభూమి అన్నారు. పల్లె ప్రగతి – పట్టణ ప్రగతిలో పట్టణాలను, పల్లెలను తీర్చి దిద్దుతున్నామని, ప్రజలే తన దేవుళ్లు – నేను పూజారిని మాత్రమేని, ప్రజల గుండెల్లో వనమా చెరగని ముద్ర అన్నారు. కార్యక్రమంలో వనమా రాఘవేందర్ రావు, మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, కాసుల వెంకట్, ఎంఏ.రజాక్, మున్సిపల్ కమిషనర్ రఘు, మున్సిపల్ డీఈ రవి, మార్కెట్ కమిటీ చైర్మన్ భూక్యా రాంబాబు, సొసైటీ చైర్మన్ మండే హనుమంతరావు, కౌన్సిలర్లు కంభంపాటి దుర్గాప్రసాద్, సుజాత, బండి నరసింహా, మాదా సత్యవతి, జయంతి మసూద్, కోలాపూరి ధర్మరాజు, వేముల ప్రసాద్, అంబుల వేణు, పల్లపు లక్ష్మణ్, కోఆప్షన్ సభ్యుడు దూడల బుచ్చయ్య, యూసుఫ్, మాదా శ్రీరాములు, సుందర్ రాజ పాల్గొన్నారు.



భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వనమా

సమస్యలు పరిష్కరించండి

కొత్తగూడెంఅర్బన్: 104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావును కలిసి గురువారం ఉద్యోగులు వినతిపత్రం అందజేశారు. తొలుత కొత్తగూడెంలో జరిగిన నిరసన కార్యక్రమం నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవి మాట్లాడుతూ.. ప్రభుత్వం 104 ఔట్ సోర్సింగ్ ఉద్యోగులందరికీ చాలీచాలని జీతాలు ఇస్తూ, వారిపై అధిక పనిభారాన్ని మోపుతూ శ్రమ దోపిడీ చేస్తోందన్నారు. ఉద్యోగులకు చెల్లించవలసిన పీఎఫ్, ఈఎస్ఐలో కూడా ఏజెన్సీ వారు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. సమాన పనికి సమాన వేతనం అందించాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా జీతాలు చెల్లించాలని విన్నవించారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, 35 సాధారణ సెలవులు ఇవ్వాలని కోరారు.

హోంగార్డులను సీఎం కనికరించాలి



మాట్లాడుతున్న కామేష్

కొత్తగూడెంఅర్బన్: చాలీచాలని జీతాలతో జీవితాలను వెళ్లదీస్తున్న హోంగార్డులపై రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు వల్లే హోంగార్డ్ రవీందర్ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ఆరోపించారు. గురువారం బీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2017లో అసెంబ్లీ సాక్షిగా హోంగార్డులను పర్మనెంట్ చేస్తానని, ఆరోగ్య బీమా కల్పించి కడుపులో పెట్టుకొని చూసుకుంటానని హామీ ఇచ్చి కేసీఆర్ మోసం చేశారని ఆరోపించారు. ఆరేళ్లు కావస్తున్నా ఇప్పటికీ ఆ హామీ నీటి మీద రాతలా ఉందని, హోంగార్డ్‌లతో వెట్టి చాకిరీ చేయించుకుంటూ వారికి సకాలంలో జీతాలు సైతం చెల్లించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిటర్మెంట్ తర్వాత వారికి ఏ విధమైన బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ఆత్మహత్యాయత్నం ఘటన జరిగినప్పటికీ సీఎంకి, హోం మంత్రికి వెళ్లి పరామర్శించే తీరిక లేకపోవడం బాధాకరమన్నారు. గంధం మల్లికార్జునరావు, సాయి, వంగా రవిశంకర్, వినయ్‌కుమార్ పాల్గొన్నారు.

హాజరు డిజిటలైజేషన్‌పై సమీక్ష

సింగరేణి(కొత్తగూడెం): సింగరేణి ఉద్యోగుల మెడికల్ అటెండెన్స్ బుక్ డిజిటలైజేషన్ ఆస్పత్రి మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎస్‌హెచ్‌ఎంఎస్) అప్‌లోడ్‌పై జీఎం వెల్ఫేర్ కట్టా బసవయ్య గురువారం ఆయన చాంబర్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. మాట్లాడుతూ.. ఆగస్టు 28న యాజమాన్యం విడుదల చేసిన సర్క్యులర్ ప్రకారం సింగరేణి ఉద్యోగుల, వారి కుటుంబ సభ్యుల వివరాలను ఆస్పత్రి మేనేజ్‌మెంట్ సిస్టమ్ వెబ్ అప్లికేషన్‌లో అప్‌లోడ్ చేసి పక్రియను వేగవంతం చేయాలన్నారు. కార్మికులు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు సకాలంలో మెరుగైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో వారి వివరాలను నమోదు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జీఎం పర్సనల్ డీజీఎం దస్‌పాల్ శ్రీనివాస్, ప్రాజెక్ట్ మేనేజర్ (ఈఆర్‌పీ) బి.హరిప్రసాద్, డీజీఎం (ఐటీ) హరిశంకర్, డీజీఎం పర్సనల్ వి.శ్రీనివాస్, పాత్తార్, పర్సనల్ మేనేజర్ ముకుంద సత్యనారాయణ, డీవైపీఎంలు కే.శివకుమార్, బి.సుశీల్, అనిల్‌కుమార్, జీకే కిరణ్‌కుమార్, ఎం.శ్రీనివాస్, ప్రవీణ్, గట్టుస్వామి, సత్యనారాయణ, బి.రేష్మ, అధికారులు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జీఎం బసవయ్య